TIMES OF VARTHA (09-07-2025)1234_times of varha main (13-2).qxd 7/9/2025 6:23 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంథాల దాసు

తెలంగాణ బుధవారం, 09 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 346 పేజీలు 08 వెల : 6/-


# యూరియా కోటాను పెంచండి..

- వరంగల్ విమానాశ్రయానికి ఆర్థికసాయం చేయండి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి సహకరించండి
- వరంగల్ విమానాశ్రయానికి ఆర్థికసాయం చేయండి
- హైదరాబాద్-బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ ఇవ్వండి
- కేంద్ర మంత్రులు పీయూశ్ గోయల్, జేపీ నడ్డాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మంగళవారం కేంద్రమంత్రిని ఆయన అధికారిక నివాసంలో కలిశారు. వర్షకాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కావల్సి ఉండగా, కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడంతో సాగు పనులు ప్రారంభమయ్యాయనీ, యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారని వివరించారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని కోరారు. యూరియా సరఫరా కోసం రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదనీ, వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## కేంద్రమంత్రి పీయూశ్ గోయల్‌తో భేటీ

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివద్ధికి సహకరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. దీనికోసం జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీఐటీ) ఆమోదించిన రూ.596.61 కోట్లను త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలని పేర్కొంటూ వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్- వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్ సాధ్యాసాధ్యాల అధ్యయనం చేస్తున్నామని కేంద్రమంత్రికి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో రక్షణ, ఏరోస్పేస్ పార్కును ఏర్పాటు చేసిందనీ, అందువల్ల హైదరాబాద్-బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధి ప్రతిపాదనలు ఇస్తామనీ, ఇక్కడ వందకు పైగా కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కేంద్రమంత్రుల్ని కలిసిన బృందంలో సీఎంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు ఉన్నారు.



# సవాలు విసిరి పారిపోయిన సీఎం

- మరో అవకాశమిస్తున్నా చర్చకు రావాలి.. లేకపోతే క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రచ్చ చేయడమే తప్ప చర్చించడం సీఎం రేవంత్ రెడ్డికి తెలియదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతులు, యువతకు ఎవరేం చేశారో చర్చించాలంటూ సవాల్ విసిరిన ముఖ్యమంత్రి ఢిల్లీ పారిపోయారని ఎద్దేవా చేశారు. మరోసారి అవకాశమిస్తున్నాననీ, సమయం, స్థలం, తేదీ వారే నిర్ణయించి చర్చకు సిద్ధం కావాలని అన్నారు. చర్చించేందుకు సిద్ధంగా లేకుంటే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బూతులు మాట్లాడటమే తప్ప రైతుల గురించి రేవంత్ రెడ్డికి మాట్లాడటం రాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై చర్చించాలని సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్ మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వచ్చారు. వందలాది మంది అనుచరులు ఆయనను అనుసరించడంతో క్లబ్ గులాబీ శ్రేణులతో నిండిపోయింది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి అని రాసి ఉన్న ఖాళీ కుర్చీని వేదికపై ఉంచారు. ఆ పక్క కుర్చీలో కేటీఆర్ కూర్చున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని విచారం ప్రకటిస్తూ బీఆర్ఎస్ నేతలు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 18 నెలలుగా 70 లక్షల మంది రైతులను, కోట్లాది కుటుంబాలను కాంగ్రెస్ దగా చేసిందని మండిపడ్డారు. హామీల అమలుకు గ్యారంటీ అంటూ నమ్మబలికి 18 నెలల తర్వాత కూడా ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. రైతుల గురించి కనీస పరిజ్ఞానం లేకుండా సీఎం మాట్లాడుతున్నారనీ, అందుకే సిద్ధపడేందుకు 72 గంటల సమయమిచ్చినట్టు తెలిపారు. స్థలం, సమయం, తేదీ ముఖ్యమంత్రి ఇష్టానికే వదిలేసినట్టు చెప్పారు. అటు నుంచి సమాధానం రాకపోవడంతో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు

మిగతా 8లో..



# ఇది కేవలం ట్రైలర్ మాత్రమే

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. రైల్ రోకో కేవలం ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు. రైల్ రోకోకు మద్ధతు, బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. తాము ఒబిసిని అని చెప్పుకునే ప్రధాని మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రతిపాదించారు.

# భద్రాద్రి ఈవోపై దాడి..

- సొమ్మసిల్లి పడిపోయిన అధికారి
- భద్రాచలంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు
- ఆలయ భూములు కబ్జా చేస్తే పిడియాక్ట్
- దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఆక్రమణకు గురైన భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి భూముల ను పరిశీలించేందుకు వెళ్ళిన భద్రాద్రి ఆలయ ఇఒర మాదేవిపై భూఅక్రమణదారులు దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పురుషోత్తపట్నంలో చోటుచేసుకుంది. భద్రాద్రి రామాలయానికి సంబంధించిన భూములు ప్రస్తుతం అల్లూరి సీతారామారాజు జిల్లా, పురుషోత్తపట్నంలో ఉన్నాయి. ఆ భూములను స్థానికులు ఆక్రమించారు. ఈ విషయంలో గత కొంత కాలంగా భూ ఆక్రమణదారులకు, దేవాదాయ శాఖ ఉద్యోగుల మధ్య వివాదం కొనసాగుతోంది. రామాలయానికి చెందిన 889.50 ఎకరాల భూములను దేవస్థానానికి అప్పగించాలని ఎపి హైకోర్టు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దాదాపు 900 ఎకరాల దేవస్థానం భూములను అన్యాక్రాంతానికి గురయ్యాయి. ఇప్పటికైనా భద్రాచలంను అనుకొని ఉన్న నాలుగు గ్రామాలను తెలంగాణలో విలీనం చేస్తే రాములోరి భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా కాపాడవచ్చని భద్రాద్రివాసులు అంటున్నారు.

మిగతా 8లో..

# నాతో పెట్టుకుంటే నాశనమైపోతావ్

- ఆదివాసీ బిడ్డ ఎదుగుదలను ఓర్వలేకపోతున్నవా?
- కేటీఆర్.. మనిషివైతే, ఆడవాళ్లను గౌరవించేవాడివైతే నేను పెట్టిన తప్పుడు కేసులేమిటో నిరూపించు : మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



'కేటీఆర్.. నువ్వు మనిషివైతే, ఆడవాళ్లను గౌరవించేవాడివైతే.. ములుగు జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై నేను తప్పుడు కేసులు పెట్టించినట్లయితే నిరూపించు' అని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, ములుగులో సీతక్క మీడియాతో మాట్లాడారు. 'కేటీఆర్.. ఆదివాసీ ఆడబిడ్డ అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నావా?. నీకు కుల బలం, ధన బలం అహంకారం ఉంటే.. నాకు ప్రజల ఆశీర్వాదం ఉంది. వారి దీవెనలతోనే ఎమ్మెల్యేనయ్యా. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిల సహకారంతో మంత్రిని కూడా అయ్యా. ఇంట్లో ఆడబిడ్డను, బయటి ఆడబిడ్డను ఇబ్బందులకు గురిచేస్తున్నావు. ఇప్పటికే నీ చెల్లి నీపైన దుమ్మెత్తి పోస్తోంది. ఇప్పుడు నాతో పెట్టుకుంటే నాశనమైపోతావ్' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టిందో కేటీఆర్ నిరూపించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టారో తాను నిరుపిస్తానని సవాల్ విసిరారు. తన జీవితం తెలిచిన పుస్తకమని, తానెవరికీ అన్యాయం చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. 70 ఏళ్ల చరిత్రలో ఒక కోయ జాతి మహిళకు మంత్రిగా అవకాశం వచ్చిందని, దీన్ని తట్టుకోలేకపోతున్నారని ధ్వజమెత్తారు. పథకాలు అందడం లేదంటూ ప్రజలు ఆత్మహత్య చేసుకుని చనిపోయేలా బీఆర్ఎస్ నాయకులే ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. నాడు నాగయ్య, నేడు రమేశ్ ఆత్మహత్యలకు బీఆర్ఎస్ పార్టీయే కారణమని ఆరోపించారు.

TIMES OF VARTHA (09-07-2025)1234_times of varha main (13-2).qxd 7/9/2025 6:23 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సాలురా మండలం సాలురా క్యాంప్,సాలం పాడ్ క్యాంప్ గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నేతలు వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంధర్నా రవి మాట్లాడుతూ.. వైయస్ఆర్ భౌతికంగా దూరమైన ఆయన ప్రజల గుండెల్లో సజీవంగానే నిలిచి ఉన్నాడని అన్నారు. రైతును రాజుని చేసిన ఘనత వైయస్ఆర్‌కె దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్,అల్లె రమేష్,మహేష్ రెడ్డి,రమేష్, చెంద్ర శేఖర్, శ్రీనివాస్,రాము,బాలకృష్ణ, రవీందర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఘనంగా వైయస్ఆర్ జయంతి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని అచన్ పల్లిలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం వైయస్ఆర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ పాషా, బోధన్ రెడ్డి సంఘం అచన్ పల్లి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ధనుంజయ రెడ్డి, కొండా రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, తేజ రెడ్డి,చిన్నారెడ్డి, బాలరాం రెడ్డి, ఇంద్ర కరణ్, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా ఇందిర మహిళా శక్తి సంబరాలు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు,వీఓఏలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇందిర మహిళా శక్తి పథకం కింద సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా చర్చించారు.ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 49కోట్ల లక్ష్యం నిర్దేశించగా,ఈ నెల వరకు రూ.12కోట్లు అందించినట్లు అధికారులు వెల్లడించారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకుని మరణించిన ఆరుగురి కుటుంబాలకు లోన్ ఇన్సూరెన్స్ కింద రూ. 4.75 లక్షలు అందించారు. మండలంలోని జానకంపేటలో త్వరలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారాలు ప్రారంభించాలనుకుంటున్న చిన్న సంఘాల సభ్యులకు ఎంటం ప్రైజెస్ కార్యక్రమం కింద 47మందికి ఆర్థిక సహాయం అందించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 65 మందికి రూ. 1,11,30,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు 35శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో వృద్ధులు, దివ్యాంగులు కిశోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయను న్నట్లు అధికారులు ప్రకటించారు.వడ్డీ లేని రుణాలు రెండు మూడు రోజుల్లో విడుదల కాను న్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కె. గంగారాం, సీసీలు భాస్కర్, మధు, పాండురంగం, ఆర్. సాయిలు, రషీద్, వాగ్మారే సంజీవ్, వినోద్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు హేమలతతో పాటు వివిధ గ్రామాల అధ్యక్షురాళ్లు, వీఓఏలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని చించోలి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను మంగళవారం నాడు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఇందిరమ్మ ఇల్లునిర్మిం చుకోవాలని వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అర్హత కలిగిన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో బిర్కూర్ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.



# బోధన్ మున్సిపల్‌లో కలెక్టర్ సమీక్ష..

### ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పర్యవేక్షణ...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో లక్ష్యాల సాధన కోసం నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన బోధన్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ ల జారీ తదితర అంశాలపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డుల వారీగా ఆయా కార్యక్రమాల అమలు తీరును, సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఉదాత్తమైన ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఇల్లు మంజూరైన లబ్దిదారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. నిర్మాణ పనులు చేపట్టే విషయంలో లబ్దిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, లబ్దిదారులకు అవసరమైన తోడ్పాటును అందించాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని వారికి మెప్మా ద్వారా రుణాలు ఇప్పించాలని, వాటిని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం వినియోగించేలా పకడ్బందీ పర్యవేక్షణ జర పాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి ఇళ్ళ నిర్మాణాలలో స్పష్ట మైన ప్రగతి కనిపించాలని అన్నారు. చిత్తశుద్ధితో కృషిచేస్తూ, లబ్ది దారులకు ప్రోత్సాహం అందిస్తే తప్పనిసరిగా వారు ఇల్లు నిర్మాణం కోసం ముందుకు వస్తారని సూచించారు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి దశల వారీగా రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం



అందిస్తోందని, అంతేకాకుండా ఉచితంగా ఇసుక సరఫరా, డ్వాక్రా, మెప్మా ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుండడం వంటి అంశాలను వివరిస్తూ లబ్దిదారులు ఇల్లు నిర్మించుకునేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ సంకల్పం నెరవేరేందుకు దోహదపడాలని కలెక్టర్ సూచించారు. ఆయా వార్డులలో నెలకొని ఉన్న పరిస్థితులపై వార్డు ఆఫీసర్లకు పూర్తి అవగాహన ఉండాలని, అప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయగలుగుతారని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి మించి మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను, ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా టైఫాయిడ్, మలేరియా, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన ప్రొసీడింగ్ లు అందించాలని, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.సమీక్ష అనంతరం కలెక్టర్ బోధన్ పట్టణంలోని పాండుఫారం తర్వాను సందర్శించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ళను నిర్మించుకోవాలని, అవసరమైన తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ,తహసీల్దార్ విట్ఠల్ తదితరులు ఉన్నారు.

## స్థల సేకరణలో జాప్యాన్ని నివారించాలి : కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

ప్రజోపయోగ పనుల కోసం అవసరమైన స్థల సేకరణలో జాప్యానికి తావులేకుండా ఆయా శాఖల అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం స్థల సేకరణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత వారం నిర్వహించిన సమీక్ష సందర్భంగా తీసుకున్న నిర్ణయాల అమలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. రోడ్ల నిర్మాణాలు, విస్తరణతో పాటు నూతన విద్యా సంస్థలు, వసతి గృహాలు, వైద్యశాలలు, మహిళా శక్తి భవనాలు వంటి వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను సకాలంలో అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని, ఇతర శాఖలతో సంప్రదింపులు జరుపుతూ త్వరితగతిన స్థల సేకరణ ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఎంపిక చేసే స్థలాలు ఆయా అవసరాలకు అనువైనవిగా, ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థల సేకరణలో పరిహారం ఖరారైన వాటికి సంబంధించి చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెప్మా



పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ శక్తి సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - - మాక్లూర్**

మాక్లూర్ మండల సమాఖ్య నందు ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళ సంఘాల ఆధ్వర్యములో జరుపుకొన్నారు.దీనిలో భాగంగా ఏపీఎం అనిల్ కుమార్, ఇందిరా మహిళా శక్తి కార్య క్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇందిరా మహిళా శక్తి సంబ రాలు జులై 7 వ తేదిన,జిల్లాస్థాయిలో 8 వ తేదీన మండల స్థాయిలో 9 వ తేది గ్రామ స్థాయిలో 10వ తేది నుండి 18 వ తేది వరకు, నియోజకవర్గస్థాయిలో నిర్వహించడం జరుగు తుందని, ఇట్టి వారోత్సవాలలో సంఘాలలో లేని మహిళలను సంఘంలో చేర్పించడం. కొత్త గ్రూపులు ఏర్పాటు చేయడం, వృద్ధాప్య సంఘాలు, కిషోర బాలికల సంఘాలు, అక్షర లక్ష్మి (వయో జన విద్య),బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి లోన్లు ,ఎంటర్ప్రైజెస్ కార్యక్రమాలలో గత సంవత్సరం సాధించిన ప్రగతి, ఈ సంవత్సరం సాధించవలసిన ప్రగతి గురించి మరియు రాబో యే కాలంలో ప్రగతి సాధించుటకు ప్రణాళికలను రూపొందించుకోవడం జరుగుతుందని , ప్రతి అంశం చర్చించడం జరిగింది. మరియు నియోజకవర్గ స్థాయిలో బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలు లోన్ బీమా మరియు ప్రమాద బీమా, క్లెయిమ్ చెక్కులు పంపిణీ జరుగుతుందని, సమాఖ్యలకు ఆర్టీసీ కి బస్సులు కొనుగోలు చేసి అద్దెకివ్వడం,పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ మొదలగు కార్యక్రమాల కు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తుందని తెలియజేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు, వి ఒ లు మరియు సీసీ లు పాల్గొన్నారు.




## ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యకపోవడంతో తీవ్ర ఇబ్బందులు

### తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు నరాల సుధాకర్

### యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

గత కొన్ని సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు నరాల సుధాకర్ అన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అధ్యక్షతన యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మొదటి మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాగృతి రాష్ట్ర నాయకుడు, కేర్ కళాశాలల అధినేత నరాల సుధాకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన కనీస స్పందన లేదని అన్నారు. అలాగే నేటి విద్యార్థులంతా ఆన్లైన్ గేమ్ లకు సోషల్ మీడియాకు బానిసరి కావద్దని భారతదేశం గర్వించదగా పౌరులుగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం విద్యార్థుల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేస్తూ అనేక సమస్యల్ని పరిష్కరించే రకంగా కృషి చేస్తుందని, ఇలాంటి విద్యార్థి సంఘాలకు విద్యార్థులు చేరి సమాజాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. అలాగే ఈ సమావేశానికి అతిథులుగా హాజరైన జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కోయడ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఒక సావిత్రిబాయి భగత్ సింగ్ లాంటి త్యాగమూర్తుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవాలని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా పోరాటంతో సాధించుకున్న తెలంగాణలో విద్యార్థులు ప్రజలు రైతులు కార్మికులు అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని నమ్మి అనేక త్యాగాలు చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్యార్థుల పక్షాన నిలబడి కొట్లాడుతున్న యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య రంగ బలోపేతానికి, ప్రభుత్వ రంగ సమస్యలను పరిష్కారానికి, ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల దోపిడి అరికట్టడానికి సెప్టెంబర్ నెలలో వైఎస్ఎఫ్ఐ తెలంగాణ మొదటి రాష్ట్ర మహాసభల వేదికపై ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని మహనీయులు కోరుకున్న సమసమాజ స్థాపన దిశకై పోరాటాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాదం తిరుపతి, జిల్లా అధ్యక్షుడు సిద్దల నాగరాజు, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వెంకటేష్, రాజేష్, మధు, నాగేష్, తిరుపతి, గణేష్, యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా నాయకులు మహేష్, వేణు, గణేష్, బాబురావు, శివ, జవహార్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
09-07-2025
3

# రెంజల్‌లో మూడు కొత్త వీసీబీలతో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



నిజామాబాదు జిల్లా రెంజల్ మండలంలో నిరంతర విద్యుత్ సరఫరాను లక్ష్యంగా చేసుకుని, రెంజల్ విద్యుత్ ఉపకేంద్రంలో మూడు కొత్త వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్లు (వీసీబీలు) ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎస్.ఈ రాపల్లి రవీందర్ నూతన వీసీబీలను సాంకేతికంగా ప్రారంభించారు. సాతాపూర్ టౌన్ ఫీడర్,న్యూ బాగేపల్లి, మరియు ధూపల్లి మూడు ఫీడర్లకు ఈ వీసీబీలను అమర్చారు.. ఈ ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను ఎక్కువశాతం నియంత్రించ వచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఈ రవీందర్ మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 108 బ్రేకర్లను అమర్చడం జరిగిందని తెలిపారు. రెంజల్‌లో ప్రారంభించిన మూడు బ్రేకర్లతో, ఏ ఫీడర్‌లో సమస్య తలెత్తినా, కేవలం ఆ ఫీడర్‌లోని వినియోగదారులకు మాత్రమే అంతరాయం ఏర్పడుతుందని, మిగిలిన ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ చర్యలు రెంజల్ మండలంలోని ప్రజలకు మెరుగైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించ డంలో దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎండి. ముక్తార్, డిఈ బోధన్ డి. వెంకట రమణ, డిఈ కన్స్ట్రక్షన్ ఎమ్మార్టీ నిజామా బాద్ తోట రాజ శేఖర్, ఏడిఈ. కన్స్ట్రక్షన్ నిజామాబాద్ మగ్దూం అలీ, ఏఈ ఆపరేషన్ రెంజల్ ఆర్.సుమిత, ఏఈ. కన్స్ట్రక్షన్ బోధన్, ఇతర సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## డొంకేశ్వర్‌లో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్

డోంకేశ్వర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొడిశేరం భుమేష్ రెడ్డి, మోర్తాడ్ బోజారెడ్డి, దెగం గంగారెడ్డి, సుంకరి నాగరాజు, వంశీ, ఫారిద్, గంగాధర్, సుమన్, భీమ్ నాయక్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా డీఐఈఓ రవికుమార్‌కు అదనపు బాధ్యతలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) రవికుమార్ ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా, మంగళవారం ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు రవికుమార్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు బాధ్యతలను స్వీకరించిన అనంతరం రవికుమార్ మాట్లాడుతూ.. ఎడపల్లి మండల అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికారు లందరి సహకారంతో, సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. రవికుమార్ నియామకం మండలంలో ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణకు, పరిపాలనా సౌలభ్యానికి ఎంతగానో దోహదపడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గాలప్ప, ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ, ఉపాధి హామీ ఏపీఎం శ్రీవాణి, పీఆర్టీయూ ఎడపల్లి, రెంజల్ మండల అధ్యక్షులు సాయరెడ్డి, సోమలింగం గౌడ్, పీఆర్టీయూ నాయకులు,టిఏలు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కి నిధులను విడుదల చేయాలి

### దళిత, గిరిజన పిల్లలకు చదువును అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బెస్ట్ అవైలబుల్ స్కూల్ కి నిధులను విడుదల చేసి దళిత, గిరిజన పిల్లలకు చదువును అందించాలని%ఎ%సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజన కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించటం కొరకు ప్రైవేట్ పాఠశాలలలో చేర్పించడానికి నిర్ణయించి గత కొంతకాలంగా ఆయా వర్గాల పిల్లలకు అడ్మిషన్లను ఇప్పించటం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆరు పాఠశాలల్లో వందలాది మంది పిల్లలకు చేర్పించి చదువు నేర్పటం జరుగుతున్నదని, గత సంవత్సరం నుంచి పిల్లలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆయా పాఠశాలల యాజమాన్యం తల్లిదండ్రులు పిల్లల ఫీజులను తెలిస్తేనే చదువు చెప్పిస్తామని చెప్పి పిల్లలను ఇంటికి పంపుతున్నారన్నారు. ఫలితంగా తమ పిల్లల చదువు దూరమవుతుందని దళిత గిరిజన కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు గత కొంతకాలంగా జిల్లాలో ఆందోళనలు నిర్వహించినప్పటికీ ఇంతవరకు వారి ఫీజు లను చెల్లించకుండా కాలయాపన చేయటంతో పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు అవుతున్నా ఆయా పిల్లలను పాఠశాలలకు పంపలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మెరుగుపరుస్తామని ప్రకటనలు ఇస్తూ వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకే చదువు లేకుండా చేయటం ఏ రకంగా సామాజిక న్యాయం అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఫీజులను చెల్లించి పిల్లలకు నాణ్యమైన విద్య అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. లేని పక్షంలో విద్యార్థుల కొరకు సిపిఎం పార్టీ వారి తరఫున ఆందోళన చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నాయకులు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్.ఐలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ వరిధిలోని మొదటి సారి పోలీస్ స్టేషన్ ఎస్.ఐలుగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను పువ్వుల మొక్కలు అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాద్యతగా విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని, వారందరికి తగిన న్యాయం చేయాలని, ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను నిఖచ్చిగా అమలుచేయాలని, ప్రతీ విషయం తమ పై అధికారులకు తెలియజేయాలని, ప్రతీ గ్రామాలలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రధానంగా సైబర్ నేరాల పై, కొత్త చట్టాలపై ప్రజలకు అవ గాహణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో ఎమ్. కళ్యాణి (దర్పల్లి పి.యస్), జడ్. సుస్మిత (ముగ్పాల్ పి.యస్), ఎమ్. రమా (ఎడపల్లి పి.యస్), కె. శైలెంధర్ ( బాల్కొండ పి.యస్), సుహాసిని (మెండోరా పి.యస్), పి. రాజేశ్వర్ (ఎర్గాట్ల పి.యస్), కిరణ్ పాల్ (టౌన్ 3 పి.యస్ ఎస్.ఐ 2) ఉన్నారు.

## సంరక్షణ చట్టంపై అవగాహన..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జానకంపేట్ జడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం ఎడపల్లి మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ, పోషణ, ప్రభుత్వ చట్టం 2007పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు పోల మల్కారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా బోధన్ డివిజన్ అధ్యక్షుడు మురహరి, విఠల్ రావు,వై. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి పి. రాజ లింగం హాజరై విద్యార్థులకు కీలక విషయాలు వివరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... సమాజంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పట్ల మన బాధ్యతను గురించి, వారి సంరక్షణకు సంబంధించి 2007లో రూపొందించిన ప్రభుత్వ చట్టం గురించి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పిం చారు. పెద్దల పట్ల చూపాల్సిన గౌరవం, వారికి ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కూడా చర్చించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుం బంలోని వృద్ధులను ఎలా చూసుకోవాలి, వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలనే అంశాలను సుదీ ర్ఘంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో ప్రధానోపాధ్యాయుడు జోన్స్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎడపల్లి మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బిల్లా మహేష్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధమైన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం తరఫున నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా బిల్లా మహేష్‌ను నియమించారు. పద్మశాలి జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి ఆదేశాల మేరకు అఖిల భారత ప్రధాన కార్యదర్శి జగన్నాథం, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. పద్మశాలి ఐక్యతకు పాటుపడి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా మురళి సూచించారు. ఈ నియామకాన్ని తెలియజేసేందుకు నగర పద్మశాలి సంఘం కల్యాణ మండపంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పద్మశాలి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత వివరాలను వెల్లడిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం నియమించిన జిల్లా అధ్యక్ష పదవి నిజమైనదని నమ్ముతూ జిల్లాలో పద్మశాలి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని రాష్ట్ర పద్మశాలి సంఘం ద్వారా ప్రభుత్వానికి వివరించడానికి రాష్ట్ర సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. అందుకే రాష్ట్ర పద్మశాలి సంఘంతో అనుబంధమైన జిల్లా పద్మశాలి సంఘం సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ పద్మశాలి అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. నిజామాబాద్ పట్టణ నగర పద్మశాలి సంఘం, నిజామాబాద్ యువజన సంఘం తరఫున బిల్లా మహేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్ముందు చేపట్టే కార్యక్రమాలకు కలిసికట్టుగా కృషి చేసి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ఉపాధ్యక్షులు కన్నా దుబ్బ రాజాం, బాగుల శ్రీనివాస్, కార్యదర్శులు సుభాష్, బూస రవి, కార్యనిర్వహక కార్యదర్శి కస్తూరి గంగరాజు, ప్రచార కార్యదర్శి బుస శ్రీనివాస్, యువజన సంఘం నాయకులు సురుకుట్ల భాస్కర్, దోర్నాల రవి, భూమేష్, మురళి, ఎర్రగుంట శ్రీనివాస్, నగర సంగం మాజీ అధ్యక్షుడు ఎస్ఆర్ సత్యపాల్, మాజీ కోశాధికారి దోర్నాల రాజు, నాయకులు బొట్టు వెంకటేష్, పల్నాటి రఘు, శిలివేరి గణేష్, కోడూరు స్వామి తర్ప అధ్యక్షులు గంగుల రవి, కృష్ణ, పొన్నం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయక్వాడి నర్సయ్య సంస్మరణ సభను విజయవంతం చేయండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

50 ఏళ్లుగా ప్రజా ఉద్యమంలో పనిచేసిన కామ్రేడ్ నాయక్వాడి నర్సయ్య సంస్మరణ సభ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 12 న నిజామాబాద్ నగరంలో అర్సపల్లి ప్రగతి కిసాన్ మున్నూరు కాపు సంఘంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నాయక్వాడ్ నర్సయ్య సంస్మరణ సభ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ కామ్రేడ్ నర్సన్న జిల్లాలో నిజాంసాగర్ సింగూరు నీళ్ల కోసం, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర వహించారని, 50 ఏండ్లుగా ప్రజా ఉద్యమంలో పని చేశారని అన్నారు. ఈనెల 12 జరిగే సంస్మరణ సభను జిల్లా ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వేములపల్లి వెంకటరామయ్య, కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్యా, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, నగర నాయకులు శివ కుమార్, రమేష్, గోపాల్, సాయిలు, రమేష్, మల్లికార్జున్, రాజు, నర్సింగరావు, పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఏ.ఎస్సైలుగా పదోన్నతులు

### ప్రమోషన్ పొందిన వారిని అభినందించిన పోలీసు కమిషనర్ సాయి చైతన్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏ.ఎస్ఐ లుగా 8 మంది ప్రమోషన్ పొందిన వారు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను కలిశారు. గత కొంతకాలంగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన ఏ ఎస్ ఐ లకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన వారిలో ఎం.డి. రియాజుద్దీన్ (హెడ్ కానిస్టేబుల్ : 1316 నందిపేట్ పి.ఎస్), కే. పరమేశ్వర్ (హెడ్ కానిస్టేబుల్ : 1397 మోగ్పాల్, పి.ఎస్), పి. వసంత్ రావు (హెడ్ కానిస్టేబుల్ : 1374, సి ఎస్ బి నిజామాబాదు), జక్రయ్య, హెడ్ కానిస్టేబుల్: 1387, టౌన్ - పి.ఎస్ నిజామాబాద్), కే. అరుణ కుమారి (ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ : 459 ఉమెన్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్), జి. అనురాధ (ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ : 637 రూరల్ పి.ఎస్, నిజామాబాద్),జీ. వి. రమనేశ్వరి (ఉమెన్ కానిస్టేబుల్ : 476, పి.సి.ఆర్ నిజామాబాద్), ముంతాజ్ బేగం (ఉమెన్ కానిస్టేబుల్ : 508, సి.సి.ఆర్బి, నిజామాబాద్)లు ఉన్నారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏ ఎస్సైలుగా పదోన్నతులు పొందిన వారిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మందులు వాడేకంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది

**మెగా వైద్య శిబిరాన్ని పోలీస్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలి**

**పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

అనారోగ్యం బారిన పడి మందులు వాడేకంటే ముందుజాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, పోలీసు శాఖలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని పోలీస్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మెగా వైద్య శిబిరాన్ని పోలీస్ శాఖ, మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో ఈ కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. సిబ్బంది ఎల్లప్పుడు విధులు నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం విషయాన్ని పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆరోగ్యం పై అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయని, అట్టి వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదన్నారు. మనం తీసుకునే అన్నిరకాల ఆహర పదార్థలలో కల్తీ చాలా మటుకు కల్తీ ఉందని, కొన్ని వ్యాదులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు ఇందులో భాగంగా ప్రత్యేకంగా ఆర్.బి.ఎస్, కంటి పరీక్ష, ఇ.సి.జి, 2డి ఈకో, క్యాన్సర్ స్క్రిన్నింగ్, బిపి, షుగర్ తదితర వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మనకు అందించే అన్న ఆరోగ్య భద్రతను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతీ సంవత్సరం ఒక్క సారైనా ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. మందులు వాడేకంటే ముందు జాగ్రతలు తీసు కోవడం మంచి దన్నారు. ఇలాంటి క్యాంప్ లు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని నిర్వాహకులను అభినందించారు. ఈ క్యాంప్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగింది. ఈ శిబిరాన్ని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలోని సిబ్బంది, పోలీస్ కార్యలయం సిబ్బంది, పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, హెూమ్ గార్డ్స్, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) రామ్ చందర్ రావు, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఎ.సి.పిలు రాజా వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ (అడ్మిన్ ), శేఖర్ బాబు ( ఎమ్.టి.ఓ ), తిరుపతి ( వెల్ఫేర్ ), సతీష్ (హెూమ్ గార్డ్సు) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ, డాక్టర్లు సుధాకర్ రావ్ సీనియర్ కార్డియాక్ సర్జన్, చంద్ర మోహన్ కార్డియాలాజిస్ట్, వంశీ జనరల్ ఫిజీసియిన్, అఫ్రిన్ గైనకొలేజిస్ట్, నిఖిత అన్ కలజీస్ట్, షాహాభాజ్ హైమద్ ఆర్థో పెడిక్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ బుచ్చయ్య కుటుంబానికి అండగా 2004 బ్యాచ్

**ఆ బ్యాచ్ పోలీస్ మిత్రులు కలిసి రూ.3లక్షల ఆర్థిక సాయం అందజేత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

2004 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ బుచ్చయ్య పిట్లం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తు ప్రమాదవశాత్తు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషాదవార్త ఆ బ్యాచ్ తోటి మిత్రులను తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించాలని దుడ్కి లో ఉన్న బుచ్చయ్య కుటుంబ సభ్యులను పలకరించి ఉమ్మడి నిజామాబాద్ కు చెందిన 2004 బ్యాచ్ కి చెందినవారు, అనంతపూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన 2004 బ్యాచ్ కి చెందిన వారందరూ అక్షరాల మూడు లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం కార్యక్రమంలో పి. నర్సింగ్ రావు, సురేష్ రాజశేఖర్, నరేష్, సాయిలు, శైలేష్, నీతారెడ్డి, స్వప్న, అనంతపూర్ ట్రైనింగ్ సెంటర్ కి చెందిన ప్రసాద్ రవీందర్ శివ రాజ్, శంకర్, సురేష్ పాల్గొన్నారు.

# నేటి సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్**

**మందమర్రి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-





కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధ వారం జాతీయ కార్మిక సంఘాలు, ప్రాంతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెను జిల్లాలో విజయ వంతం చేయాలని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, మంద మర్రి పట్టణ అధ్యక్షుడు వడ్ల కొండ రంజిత్ గౌడ్ లు మంగళ వారం వేరువేరు ప్రకటనలో తెలిపారు. ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి, ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ల సూచనల మేరకు జూలై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయడానికి ఐఎన్టియుసి ముందుండి పోరాడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఆకాశంలో నడిచే విమానాలను, సముద్రాలపై నడిచే నౌకలను, భూమిపై నడిచే రైళ్లను, భూగర్భ గనులను, సైనిక వ్యవస్థను, చివరికి అంతరిక్షాన్ని సైతం ప్రైవేటికరణ చేసి ఆదానీ, అంబానీలకు ఈ దేశ సంపదను, శ్రామికశక్తిని దోచిపెట్టడానికి కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి, కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం, కనీస వేతన చట్టాన్ని నీరుగార్చడం, బోనస్ లేకుండా చేయడం, పనిగంటలను పెంచడం, పిఎఫ్ ను కుదించడం, పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా చేయడం తదితర అంశాలను జోడించి, తయారుచేసిన ఈ చట్టాల వలన కార్మిక సంఘాలు నిర్వీర్యమవ్వడమే కాకుండా సమ్మె చేసే హక్కును సైతం కార్మికులు కోల్పోతున్నారని, కార్మికుల జీవితాలు దుర్భల్యమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూలై 9న జరిగే సమ్మెలో ఐక్యమత్యంతో సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులందరూ పాల్గొని, సమ్మెను విజయ వంతం చేసి, కార్మిక శక్తిని చూపాలని పిలుపునిచ్చారు.

# కేంద్రీయ విద్యాలయంలో మాక్ డ్రిల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త




మహబూబాబాద్ జిల్లా న్యూస్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం విద్యార్థులచే మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అస్వస్థకు గురైన వారిని సిపిఆర్ చేసే విధానాన్ని విద్యార్థులచే నాటక రూపంలో ప్రదర్శింపజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. గుండెపోటు, శ్వాస ఆగిపోవడం వంటి గురైతే తక్షణమే సి పి ఆర్ చేసే విధానాన్ని వివరించారు. అగ్ని ప్రమాదాలు ఎదురైనప్పుడు తక్షణమే ప్రమాద నియంత్రణ కోసం మాక్ డ్రిల్ ను నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గాంధీ గంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధీనంలోనే గాంధీ గంజ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగంగా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ గాంధీ గంజిలో రిటైల్ కూరగాయల వర్తకులకు కూరగాయల అమ్మకానికి అనుగుణంగా నూతన షెడ్డు నిర్మించి ఇవ్వాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, మార్కెట్ యార్డు రికార్డులో పేర్లు నమోదు చేసి అద్దె వసూలు చేయాలని, వర్షాకాలంలో మార్కెట్ యార్డులో మురుగునీరు సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ వ్యాపారస్తులు కూరగాయల వార్తలకుల దగ్గర వసూలు చేస్తున్న అక్రమ డబ్బులు వసూళ్లను ఆపాలని, గాంధీ గంజ్ లోపల మార్కెట్ యార్డ్ పరిసరాలు చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ ముప్పగంగా రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ రిటైల్ వర్తకుల సంఘం అధ్యక్షులు బి. లింగం, ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, నాయకులు సత్యనారాయణ, సలీం, గోవర్ధన్, సాయిలు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలోని నేరల్ తండాలో రైతులకు యూరియా పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని నేరల్ తండా లో మంగళవారం రోజు సొసైటీ గోదాములో స్థానిక సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ ఆధ్వర్యంలో రైతులకు మసాలా (మిశ్రమ) యూరియా సంచుల పంపిణీ కార్యక్రమం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సంవత్సరాలుగా ఎరువుల కోసం ఎదురుచూస్తున్న తమ కల నేరవేరడం పట్ల గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారని డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ తెలిపారు. ఈ గోదాము నిర్మాణానికి మరియు ఎరువుల పంపిణీకి సహకరించిన గ్రామ ప్రజలకు, రైతులకు ఆయన ఎల్లవేళలా అండగా ఉంటానని, వారికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తన హయాంలో గోదాము నిర్మించడం మరియు యూరియా పంపిణీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, సీఈఓ గాండ్ల సాయిలు, డైరెక్టర్ గాండ్ల లక్ష్మణ్, సొసైటీ సిబ్బంది సాయిరాం, మాలోత్ రమేష్ మరియు రైతులు బంత్య, రఘునాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. సొసైటీ పాలకవర్గ సభ్యులకు రాథోడ్ నెహ్రూ మనఃపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చికిత్స పొందుతూ చిన్నారి మృతి





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందిన ఘటన మాక్లూర్ మండలంలో చోటుచేసుకుంది. లియా నాయక్ తాండాకు చెందిన బాణావత్ విజయ్‌కుమార్, యశోద దంపతుల కుమార్తె యశస్వి (4) జూలై 3న సమీప బంధువులైన మాలవత్ నారాయణ ఇంటికి ఆడుకోవడానికి వెళ్లింది. అక్కడ ఇంట్లో వేడి నీళ్ల కోసం పెట్టిన బకెట్ వద్ద విద్యుత్ లీకేజీ ఉండటంతో చిన్నారి షాక్‌కు గురైంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం నిజామాబాద్‌లోని సుఖీభవ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ కొంపల్లిలోని సురక్ష ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే చికిత్స పొందుతూనే చిన్నారి పరిస్థితి విషమించడంతో జూలై 8 ఉదయం 9.45కి మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు. ఘటనపై మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం పెగడపల్లి, టేకుమట్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల తహశీల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ, విద్యార్థులతో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి వృక్షాలుగా అభివృద్ధి చెందితే వాతావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భావి తరాలకు సహజ సిద్ధమైన మంచి పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెగడపల్లి గ్రామంలో 1000 మొక్కలు, టేకుమట్ల గ్రామంలో 600 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెస్టిసైడ్ డీలర్లతో సమావేశం యూరియా కొరత లేదు

**పురుగు మందులకు లింకు లేకుండా రైతులకు యూరియా అందిస్తాం**

**ఏడిఏ రమేష్ బాబు వెల్లడి....**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని తుంగతుర్తి మరియు పలు గ్రామాలలోని పెస్టిసైడ్ డీలర్లతో ఈరోజు అగ్రికల్చర్ ఆఫీసులో ఏ డి ఏ రమేష్ బాబు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మా మండలంలో యూరియా 3000 బస్తాల నిల్వ ఉన్నట్లు రైతులకు ఎలాంటి కొరత ఇబ్బందులు లేవని వాటిని ఎమ్మార్పీ రేటుకే అమ్మే విధంగా చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం యూరియా నిల్వలు సరిగా లేవని కొంతమంది కొరత సృష్టించి వాటికి పోటీగా కొన్ని పురుగుమందులను అమ్మే అందుకు ప్రయత్నిస్తుండగా రైతులు వారి గోడును వినిపించడంతో తక్షణమే పెస్టిసైడ్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి కొరతలేదు ఎమ్మార్పీ రేట్లకే యూరియా యూరియా ను అమ్మడం జరుగుతుందని యూరియా బస్తాలకు పోటీగా ఏ పెస్టిసైడ్ షాపు యజమాని అమ్మిన మాకు తెలియపరచాలని వాటికి పోటీగా ఏ పురుగుమందు అమ్మిన వారిపై చర్యలు చట్ట రీత్యా తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఈ తుంగతుర్తి నియోజకవర్గంలో పలు మండలాలలో యూరియా నిలువలు ఈ వానకాలం పంటలకు సరిపోను సరపరా చేస్తామని జిల్లా యంత్రాంగం రైతులకు భరోసా ఇచ్చారు. ఇంకా మనకు కంపెనీ వద్ద నుండి మిర్యాలగూడ డీలర్ల వద్ద నుండి మన సూర్యాపేట జిల్లాకు యూరియాను ప్రతిరోజు దింపుకోవడం జరుగుతుందన్నారు. కావున రైతులకు ఎలాంటి సందేహాలు లేవని వారు తెలిపారు. ఏ మండలంలోనైనా పెస్టి సైడ్ డీలర్లు రైతులకు ఎక్కువ ధరలకు అమ్మినట్లు చెప్పినట్లయితే యూరియా కొరతను సృష్టించినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కావున రైతులు అధైర్య పడకుండా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం కూడా కొన్ని సబ్సిడీపై విత్తనాలను అందివ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బాలకృష్ణ పలు గ్రామాల అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రైతు భరోసా,మహిళలకు వడ్డీ లేని రుణాలు..

- ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క
- పేదవాడి సొంత ఇంటి కల సహకారం కోసం ఇందిరమ్మ పథకం
- భూ సమస్యలు పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం అమలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మంగళవారం మహబూబాబాద్ జిల్ల సోమ్లాతండ ,గ్రామ పంచాయతీ కేసముద్రం మున్సిపాలిటి పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ హౌ సింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ట్రై కార్ చైర్మన్ బెల్లాయ నాయక్, తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, మహబూబాబాద్ పరిధిలో (07) పనులకు గాను అంచనా వ్యాయం 71.43 కోట్ల తో రహదారులు, పురపాలక పట్టణ అభివృద్ధి, ట్రైబల్ వెల్ఫేర్, నూతన సబ్ స్టేషన్ నిర్మాణం, శంకుస్థాపనలు,కేసముద్రం పరిధిలో (36) పనులకు గాను అంచనా వ్యాయం 223,35 కోట్లతో కేసముద్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, రహదారులు, భవనాల శాఖ, పట్టణంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం 12 కోట్ల రూపాయలు మంజూరు, తెలంగాణ ట్రాన్స్మిషన్ నూతన సబ్స్టేషన్ నిర్మాణం, సీసీ రోడ్లు కల్వర్టులు అంతర్గత అభివృద్ధి పనులు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నూతనగిడ్డంగుల నిర్మాణం, దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధి పనులు, తదితర శంకుస్థాపనలు చేశారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ, జిల్లాలోని స్వయం సహాయక 11263, గ్రూపులకు 2129. లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ యావత్తు ప్రపంచం ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రైతు భరోసా, రుణమాఫీ, వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం అమలు నిధుల పెంపు, ప్రభుత్వ పాఠశాలలో కాస్మోటోకి చార్జీల పెంపు, నూతన డైట్ మెనూ అమలు, త్రాగునీరు, సాగునీరు, తదితర అనేక పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వంలో ధరణి ద్వారా అనేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వం నూతన భూభారతి రెవెన్యూ చట్టం అమలు చేసి ప్రతి ఒక్కరి భూ సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని అన్నారు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు,జిల్లాలోని నారాయణపురం, సీతానగరం, పంతులు తండా లలో ఉన్న భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా యంత్రంగానికి ఆదేశాలు జారీ చేశారు,కేసముద్రం సభ వేదిక ప్రజా పాలనలో ప్రగతి బాట సభలో రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన విస్తృతంగా సాగుతుందని 9 రోజుల్లోనే 9000 కోట్ల రైతు భరోసా అందించి రైతు సంక్షేమానికి పెద్ద పీఠ వేషమన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో కేవలం 15 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తే మా ప్రభుత్వం 17 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసి చూపించమన్నారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ ముఖ్యమంత్రి సలహాదారులు ఈ రాష్ట్రంలో ఇందిరమ్మా పాలన ఏర్పడటానికి ముఖ్య భూమిక పోషించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెన్నంటి వుండిన నేత వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విదంగా 200 కోట్ల రూపాయల నిధులతో రోడ్లన్నీ మంజూరు జరిగాయాన్ని నేడు వ్యవసాయ ఉత్పత్తులకు అవసరం ఉన్న గిడ్డంగులను సుమారు 10 కోట్ల రూపాయలతో నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.నేడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క100 కోట్ల రూపాయలతో కేసముద్రం మండల కేంద్రంలో 133 కెవి సబ్ స్టేషన్ 3 33 కెవి సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసు న్నామన్నారు..రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, దళసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, సభను ఉద్దేశించి మాట్లాడారు, ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఖమ్మం పోలీస్ కమిషనర్, కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో 8020 దరఖాస్తుల స్వీకరణ..

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని 11 మండలాలలో 23 గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులో 8020 దరఖాస్తులను లబ్ధిదారులను స్వీకరించినట్లు బాన్సువాడ రెవెన్యూ అధికారులు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బాన్సువాడ మండలంలోని 19 గ్రామాలలో 686 దరఖాస్తులు, బిచ్కుంద మండలంలో 29 గ్రామాల నుండి 1178 దరఖాస్తులు, బీర్కూరు మండలంలోని 15 గ్రామాలలో 328 దరఖాస్తులు, డోంగ్లి మండలంలోని 15 గ్రామాలలో 97 దరఖాస్తులు, జుక్కల్ మండలంలోని 31 గ్రామాలలో 5 65 దరఖాస్తులు, మద్నూర్ మండలంలోని 27 గ్రామాలలో 771 దరఖాస్తులు, మహమ్మద్ నగర్ మండలంలోని 18 గ్రామాలలో 1401 దరఖాస్తులు, నసురుల్లాబాద్ మండలంలోని 16 గ్రామాలలో 821 దరఖాస్తులు, నిజం సాగర్ మండలంలోని 12 గ్రామాలలో 119 5 దరఖాస్తులు, పెద్ద కొడంగల్ మండలంలోని 14 గ్రామాలలో 499 దరఖాస్తులు, పిట్లం మండలంలోని 27 గ్రామాలలో 479 దరఖాస్తులు స్వీకరించినట్లు రెవెన్యూ డివిజన్ కేంద్రం అధికారులు పేర్కొన్నారు

# బాన్సువాడలో ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాల పండుగ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మంగళవారం పోల్కం పరివార్ వారి ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మకు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాత బాన్సువాడ శాంతినగర్ నుండి బాజా భజంత్రీలతో బోనాల ఊరేగింపు మొదలై కొత్త బాన్సువాడలోని జండా గల్లిలో గల ముత్యాల పోచమ్మ ఆలయం వరకు కొనసాగింది .అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేపట్టి, ధూప ,దీప ,నైవేద్యాలు, సమర్పించి ,హారతులు, ఇచ్చారు. అనంతరం మేకను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పోల్కం పరివార్ ప్రతినిధులు పోల్కం కిషన్, పోల్కం గోపాల్ తో పాటు పోల్కం పరివారం మహిళలు, ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# గాంధారిలో ఘనంగా వన మహోత్సవం

డి. పి. ఓ మురళి ఎంపిడిఓ రాజేశ్వర్



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి


గాంధారి మండల కేంద్రంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) రాజేశ్వర్ మాట్లాడుతూ,.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి (డి.పి.ఓ) మురళి, ఎంపిడిఓ రాజేశ్వర్, మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధి హామీ పథకం ఏపీఓ మధు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివి

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, నూడా చైర్మన్ కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డికి నిజామాబాద్ జిల్లాతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, ఆయన పుట్టినరోజును నిజాంసాగర్ లో జరుపుకున్నారని, అదేవిధంగా గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దని ఆయన అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం మనతో ఉంటే జాతీయ కాంగ్రెస్లో ఉన్నత స్థాయిలో ఉ ఒడేవారని రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకత్వంలో ఉన్నప్పుడు జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర నాయకులుగా తీర్చిదిద్దింది ఆయనే అని, ప్రస్తుతం ఆయన శిష్యుడుగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని, ఆయన ఆశయాలను ఆలోచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళ్తున్నారని దానికి మనందరం మద్దతుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు, ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడని, రైతులకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. విద్యార్థుల చదువుల కోసం స్కూల్ షిప్ లు అందించి ఎంతో మందికి ఉచిత విద్యుత్ అందించాడని, రాష్ట్రాన్ని ఐటీ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లిన నాయకుడని ఆయన అన్నారు. అనంతరం రామ్ భూపాల్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని, జిల్లాకు ఎత్తిపోతల పథకాలు అందించి సాగు తాగు నీరు అందించాడని ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఆయన మార్గంలోనే రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా సెల్ అధ్యక్షుడు యాదగిరి, సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఫిషర్మాన్ చైర్మన్ శ్రీనివాస్, నగర సెల్ అధ్యక్షుడు వినయ్, డీసీసీ డెలిగేట్ లవంగ ప్రమోద్, స్వామి గౌడ్, ముష్ను పటేల్, సంగెం సాయిలు పాల్గొన్నారు.



# గాంధారి ఎస్సై ఆంజనేయులుకు కరీంనగర్ డ్యూటీ మీట్‌లో రజత పతకం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

కరీంనగర్ జిల్లా లో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో గాంధారి ఎస్సై ఆంజనేయులు రజత పథకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, శాస్త్రీయ పద్ధతుల్లో నేర పరిశోధనను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఈ పురస్కారం స్ఫూర్తిని స్తుందని పేర్కొన్నారు.నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా నేరస్తులను త్వరితగతిన గుర్తించి, న్యాయస్థానంలో నేరారోపణ రుజువు చేయడానికి బలమైన సాక్ష్యాధారాలను సేకరించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విజయం తన ఒక్కడిదే కాదని, ఉన్నతాధికారుల ప్రోత్సాహం, సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలందిస్తానని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోనం సమర్పించిన పోచారం దంపతులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామంలో ఆషాఢ మాసం బోనాల పండుగలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి - పుష్ప , సోదరుడు శ్రీ పోచారం శంభు రెడ్డి - ప్రేమల . ఈ బోనాల పండుగ ఉత్సవాలలోబాన్సువాడ మండల నాయకులు, పోచారం గ్రామస్థులు, పాల్గొన్నారు.

# 27న కామారెడ్డిలో జరిగే బహుజన ఆ లైబాలై కరపత్రాల ఆవిష్కరణ

## చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణంలోని ఆర్ఎంబి గెస్ట్ హౌస్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో జరిగే బహుజన అలైబలై బహిరంగ సభ కరపత్రాలను బాన్స్వాడ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు రాజ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు బిచ్కుంద ప్రశాంత్ కుమార్ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ అలై బలై బహిరంగ సభకు ప్రతి ఒక్క అంబేద్కర్ వాది, ప్రతి ఒక్క బహుజన వాది, తప్పకుండా తరలివెల్లి సక్సెస్ చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, జంగం శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తెంకి బాలరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ నరసింహులు, బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 09-07-2025


# ఎలాంటి పర్మిషన్స్ లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల..!

- కోర్టు నుంచి డీఈఓకి ఆర్డర్స్ వచ్చాయి అంటున్నా యాజమాన్యం..!
- నాలుగు వారాలు ఆగండి అంటూ మౌనం వహిస్తున్న డీఈ ఓ.. గందరగోళంలో విద్యార్థులు, తల్లితండ్రులు..!
- తొందరగా స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుకుంటున్న విద్యార్థి సంఘాలు టిఎన్ఎస్ఎఫ్ , పిడిఎస్‌యు (ఎస్ ),టిఎస్‌పి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండా బాన్సువాడలో శ్రీ చైతన్య పాఠశాల నడిపిస్తున్నడంతో.మంగళవారం నాడు విద్యార్థి సంఘాల తరఫున వెళ్లి అడగడం జరిగింది...! శ్రీ చైతన్య యాజమాన్యం కోర్టు నుంచి డీఈఓ కి ఒక ఆదేశం వచ్చిందని శ్రీ చైతన్య యాజ మాన్యం తెలియజేయడం జరిగింది...!నాలుగు వారాలు ఏదైనా ఒక నిర్ణయానికి తెలియ జేయాలని కోర్టు ఆర్డర్లో ఉందనీ... అప్పటివరకు పాఠశాలని నడిపిస్తున్నామని ఆదేశాల ప్రకారం మాకు కచ్చితంగా పర్మిషన్ వస్తుందని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం చెబుతుంది...! ఆ ఒక్క నిర్ణయాన్ని తెలియజేయడానికి డీఈఓ కి నాలుగు వారాల సమయాన్ని కోర్టు ఇవ్వడం జరిగిందని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం చెప్పడం జరుగుతుంది....! డీఈఓ నుంచి ఎలాంటి పర్మిషన్ రాకన్న ముందే మీరు ఇలా పాఠశాలని నడపడం కరెక్ట్ కాదని స్పష్టమైన ఆదేశాలు వచ్చే వరకు మీరు పాఠశాలను మూసి ఉంచాలి అని రన్ చేయకూడదని విద్యార్థి సంఘాలు తెలియజేయడం



జరిగింది ఏదైనా స్పష్టమైన ఆదేశాన్ని విద్యాశాఖ తరఫున తొందరగా ఇవ్వాలని కోరుకుంటున్నాం.. .!ఈ కార్యక్రమంలో విద్యార్థి తెలుగూ నాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పుట్ట భాస్కర్, పి డి ఎస్ యు (ఎస్) బాలరాజు, టి ఎస్ పి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎడపల్లిలో భారీకేడ్ల ఏర్పాటు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి
ఎడపల్లి మండలంలో ఇటీవల జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోగా,పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనల పట్ల తక్షణమే స్పందించిన పోలీస్ శాఖ, ప్రమాదాల నివారణకు పలు చర్యలు చేపట్టింది.

### తాజా ప్రమాదం - అప్రమత్తమైన అధికారులు...

సోమవారం,ఎడపల్లి మండలంలోని దూపల్లి గేటు వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై జరిగిన కారు-టీవీఎస్ మోపెడ్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఒక మహిళ తీవ్ర గాయాలపాలైంది. ఈ సంఘటనతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు.రోడ్డు భద్రతను పటిష్టం చేయాల్సిన ఆవశ్యకతను గుర్తించి, తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

### పోలీసుల చర్యలు - భారీకేడ్ల ఏర్పాటు...

బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, రూరల్ సీఐ విజయ్ బాబు,ఎడపల్లి ఎస్సై రమ ఆధ్వర్యం లో బోధన్-నిజామాబాద్ రహదారిలోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ముందు,అలాగే దూపల్లి గేటు వద్ద భారీకేడ్లను ఏర్పాటు చేశారు.ఈ భారీకేడ్ల ఏర్పాటు ద్వారా వాహనాల వేగాన్ని నియం త్రించి, ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీస్ అధికారులు భావిస్తున్నారు. వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని, తద్వారా సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### ఎంపీడీవో రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి
గాంధారి మండల కేంద్రంలో మంగళవారం నాడు "ఇందిరా మహిళా శక్తి" సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రాజేశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ప్రతి మహిళ పాలుపంచుకుని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.ఐ.బి.డి.పి.యం శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఇంకా మహిళా సంఘాలలో చేరని మహిళలను గుర్తించి, వారిని సంఘాలలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కమ్యూనిటీ కోఆర్డినేటర్లను (సీసీలను) కోరారు. బ్యాంకు రుణాలు ఇప్పించి, వాటిని తిరిగి వసూలు చేయించాల్సిన బాధ్యతను కూడా ఆయన గుర్తుచేశారు. ఇందిరా మహిళా శక్తి



సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని మంజూరు చేసిందని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాల సమావేశాలు, ఆర్థిక లావాదేవీలు సక్రమంగా జరగాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప, కోశాధికారి కవిత, ఏపీఎం గంగరాజు, సీసీలు భూమయ్య, రాజు, అంజయ్య, కాంత్ రెడ్డి, రాజయ్య, రాజేశ్వర్, సిహెచ్ రాజయ్య మరియు వివిధ గ్రామాల సంఘాల పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన బిజెపి నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలానికి బదిలీపై నూతనంగా విచ్చేసిన ఎస్సై పి.రాఘవేందర్ ను మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు సున్నం సాయిలు ,జిల్లా నాయకులు వడ్ల సతీష్, సీనియర్ నాయకులు పెర్క రాములు ,అరిగె నారాయణ, మనూర్ సాయిలు, ఉల్లెంగ గోపి, రవి డాక్టర్, కొప్పుల సాయిలు, శేఖర్, ఉల్లెంగ పర్వయ్య ,బ్యాగరి సాయిలు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# అయ్యప్ప నిత్యాన్నదాన ట్రస్ట్‌కు మాజీ ఎంపీ బీబీ పాటిల్ 5 లక్షల విరాళం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ అయ్యప్ప ఆలయ శ్రీ అయ్యప్ప నిత్య అన్నదాన ట్రస్టుకు జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ట్రస్ట్ కు రూ.5 లక్షల విరాళం ఇచ్చారు. అట్టి రూపాయల ను అయ్యప్ప నిత్యానంద ట్రస్టు ఖాతాలో వేయడం జరిగింది చెప్పిన వెంటనే ఖాతాలో వేయడం నిజంగా అభినందనీయం వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యా లు ప్రసాదించాలని అయ్యప్పస్వామి ఆలయ గురుస్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమ ంలో అయ్యప్ప నిత్యా అన్నదానం ట్రస్ట్ అధ్యక్షులు బెజుగం శంకర్ గుప్తా, కార్యదర్శి మామిళ్ల రాజు, ప్రతినిధులు జపాల చంద్రశేఖర్ శర్మ, పైడి మల్ లక్ష్మీనారాయణ గుప్తా, వెంకటేశం గురుస్వామి, తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సైకి సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్
సదాశివనగర్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పుష్పరాజును ఉత్తునూర్ గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ గుడ్ల శ్రీకాంత్ రావు, విజయ డైరీ పాలకేంద్రం అధ్యక్షులు దొడ్లే రవి, నవీన్, పబ్బ సంజీవ్, మైసయ్య, మానంజి చిన్న వీరన్న, గుడ్ల రాము, మానంజి శ్రీకాంత్, వీరన్ రావు, కొత్తగొల్ల మోహన్ తదితరులు పాలొన్నారు



# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం



టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ
ముదిగొండ మండలంలోని సువర్ణపురం గ్రామంలో రైతులు మల్లిశెట్టి సతీష్ మరియు అశోక్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో వ్యవసాయ అధికారి సరిత, ఉద్యాన అధికారి ఎ.విష్ణు, ఫమ్మి క్లస్టర్ ఏ ఈ ఓ లిఖిత , ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ పాల్గొన్నారు. ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంటలాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం రూ.200ల విలువ గల మొక్కని రాయితీ మీద రూ.20లకి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్ సి, ఎస్ టీ లకు 100 శాతం, బీసీలకు, చిన్న సన్న కారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ విధంగా ఆయిల్ పామ్ మొక్కలకు, తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి రూ.50,918లు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.

# బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామ్ చందర్రావుకు శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నాడు నూత నంగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ని బాన్సువాడ బిజెపినాయకులుమర్యాదపదకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, చిదుర సాయిలు, బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అందే చిరంజీవి,ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ ప్రసాద్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ గురుజ శివ, శంకర్ ,బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి, సుధీర్, తదితరులు ,పాల్గొన్నారు.

# హైదరాబాదులో బోనం ఎత్తిన రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
ఆషాఢ మాసం సందర్భంగ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నందు బోనం ఎత్తుకుని గ్రామదేవత శ్రీ పోచమ్మ ఆలయంలో బోనం సమర్పించిన రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ . ఆషాఢ మాసం బోనాల పండుగ కార్యక్రమంలో ఎం డి రాములు, జనరల్ మేనేజర్ యూనుస్, ఆఫీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదంచేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండల కేంద్రంలో నేడు బుధవారం జరిగే సార్వత్రిక సమ్మె లో భాగంగా ఉదయం 10 గంటలకి. జుక్కల్ మండల కేంద్రంలోని. మాత్మ బసవేశ్వర. చౌక్ నుండి. ఎమ్మార్వో కార్యాలయం. జుక్కల్ వరకు జరిగే ర్యాలీ లో జుక్కల్ నియోజకవర్గం లోని. మహమ్మద్ నగర్. నిజాంసాగర్. పిట్లం. కొడప్గల్ పెద్ద. డోంగ్లి. మద్నూర్. బిచ్కుంద. జూకల్. 8 మండల పరిధిలోని అన్ని గ్రామాల. గ్రామపంచాయతీ కార్మికులు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. ఆశా కార్యకర్తలు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్. బిచ్కుంద టౌన్ మున్సిపల్ కార్మికులు. వీరితో పాటు. జుక్కల్ నియోజకవర్గంలోని 8 మండలాల. అసైన్డ్ పోడు రైతులు. ప్రతి ఒక్కరూ రేపు జూకల్ లో జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ. నియోజకవర్గంలోని. కార్మికులకు. రైతులకు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

# బిచ్కుందలో శవపేటికను విరాళంగా అందించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




లయన్స్ క్లబ్ ఆఫ్ బిచ్కుంద డైమండ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు రాజు, రీజియన్ చైర్ పర్సన్ ఓం ప్రకాష్ శీతల శవపేటికను( ఫ్రీజర్)ను బిచ్కుంద మఠాధిపతి శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య చేతుల మీదుగా బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ షేక్ హాయ్యు%శీ% కి అందజే యడం జరిగింది .బిచ్కుంద గ్రామస్తుల సౌకర్యార్థం గ్రామంలో ఎవరైనా చనిపోతే ఉచితంగా తీసుకుని వెళ్ళవచ్చును. ఇట్టి కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ గోపాల్, సభ్యులు లక్ష్మణ్ ,జగదీష్ ,అలాగే మున్సిపల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
09-07-2025



# గంజాయి ముఠా అరెస్టు.. మోకిలా వద్ద 38 కిలోల గంజాయి పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మండలంలోని మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణాకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. మోకిలా పోలీసులు, రాజేంద్ర నగర్ SOT బృందం కలిసి సోమవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ అరెస్టులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. కొల్లూరు గేట్ సమీపంలోని బ్రిందావన్ గార్డెన్స్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా 38 కిలోల గంజాయి బయటపడిందని వెల్లడించారు. అరెస్టు చేసిన వారిని ఒడిశాకు చెందిన దాశరధి ప్రధాన్ (26), సైబా నాయక్ (21), నీలు మండల్ (21), సాగర్ సమాల్ (25)లుగా గుర్తించారు. వీరు ఒడిశాలోని ప్రదీప్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని కార్మిక వాసస్థలాల్లో అధిక లాభాల కోసం విక్రయిస్తున్నట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. "మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరం. దీంట్లో పాలుపంచుకున్నవారికి పది సంవత్సరాల వరకు శిక్ష పడుతుంది. ప్రజలు ఇటువంటి పనుల నుంచి దూరంగా ఉండాలి. ఏదైనా సమాచారం ఉంటే 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి" అని ఏసీపీ రమణగౌడ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాజేంద్రనగర్ SOT సీఐ అంజయ్య, మోకిలా ఎస్ఐ కోటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మండల సొసైటీ చైర్మన్ తుపాకుల వెలగొండ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల సొసైటీ చైర్మన్ అన్నారు. ముదిగొండ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల వైద్యాధికారి తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. దోమల ఉత్పత్తిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే, ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు.

# బోనకల్ నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు

## ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలోని బోనకల్ విద్యుత్ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ హెచ్ఆర్డి డైరెక్టర్ ప్రభాకర్ బోనకల్ కు నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయము అసిస్టెంట్ డివిజన్ కార్యాలయము రెవిన్యూ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఎన్పీడీసీఎల్ అధికారులు స్థల పరిశీలన చేశారు దీని ద్వారా అధికారులు ప్రజలకు దగ్గర ఉండటం వలన విద్యుత్ సమస్యలు త్వరగా తగ్గించవచ్చని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి, వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్, బోనకల్ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, రావినూతల లైన్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి, బ్రాహ్మణపల్లి అసిస్టెంట్ లైన్మెన్ రమేష్, బోనకల్ అసిస్టెంట్ లైన్మెన్ రాజేష్, పెద్ద బీరవల్లి అన్మాడ్ తిరుపతిరావు, గార్లపాడు అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్, గోవిందాపురం ఎల్ అన్మాడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కొండబాల, లింగాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు .మొదటిగా బిఆర్ఎస్ నాయకులు పర్సగాని బసవయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కాసిమల్ల వెంకట్ కుమారులు నాగగోపి, నందకిషోర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి లచ్చయ్య, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మంకెన రమేష్, సిలివేరు సైదులు, వంకాయలపాటి సత్యనారాయణ,వేముల నరసయ్య, లక్ష్మీనారాయణ, వీరబాబు, పర్సగని ఎడుకొండలు , పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

# చిర్రా వీరమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ నాయకులు, బొప్పారం గ్రామ కాంగ్రెస్ నాయకులు చిర్ర సుబ్బయ్య మాతృమూర్తి చిర్ర వీరమ్మ మంగళవారం అనారోగ్య కారణంతో మృతి చెందింది. దీంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు వీరమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్,పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మండల నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

## తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ



ముదిగొండ మండల పరిధిలోని పెద్ద మండవ గ్రామంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పర్యటన నేపథ్యంలో గతంలో ఇళ్ళ స్థలాలు ఉండి ఇందిరమ్మ ఇళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకి వినతి పత్రం అందజేయడంతో విచారణ చేపట్టమని స్థానిక తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ కి ఆదేశించడంతో తహశీల్దార్ పెద్ద మండవలో క్షేత్ర స్థాయిలో సందర్శించి విచారణ చేపట్టారు.

# అంగరంగ వైభవంగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఎరుకుల కృష్ణ మాదిగ జన్మదిన వేడుక ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ పాల్గొని 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండదండలుగా ఉండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ సాధించి పెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించిన డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ని చాలుతో సన్మానించుకోవడం జరిగింది .గ్రామ పెద్దలు యువకులు గ్రామ కమిటీ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది .

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక వర్గాన్ని బలి చేసే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 10:00 పని విధానం జీవోను రద్దు చేయాలని టి యు సి ఐ అనుబంధ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మొర్రి మేకల నాగరాజు అన్నారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడ పత్రికను నాగులవంచనందు ఆవిష్కరించి నారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నాగులంచలోని భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు అందరూ 9న అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగస్వామ్యం సమ్మెను విజయవంతం చేయాలని కోరినారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోళ్లను ముందుకు తెచ్చిందని దీనివల్ల కార్మిక వర్గానికి అన్యాయం జరుగుతుంది. అన్నారు వీటిని తిప్పి కొట్టడమే కార్మిక వర్గం ముందున్న ప్రధాన కర్తవ్యం అన్నారు రేపు జరిగే సమ్మెను జయప్రదం చేయటం ద్వారానే కార్మికుల హక్కులు కార్మిక చట్టాలు నిలబడతాయన్నారు. ఈ పోస్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ ఉప సర్పంచి ఎరదేశి వినోద, చిరా లింగ బాబు, రేణుక ,శివ ,నరసయ్య, యశోద తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి సంత వేలంపాటను దక్కించుకున్న పెండెం వెంకన్న

## తాసిల్దార్ దయానంద్ వెల్లడి..

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి పట్టణంలోని గ్రామపంచాయతీ పరిధిలో సంత నిర్వహణ హక్కుల కోసం నిర్వ హించిన వేలంపాటు చివరకు ముగిసింది. గత సంవత్సరం కంటే తక్కువ స్పందన రావ డంతో మొదటి రెండు విడతల వేలంపాటలు వాయిదా పడగా, మూడవసారి నిర్వహించిన వేలంపాటలో పెండెం వెంకన్న రూ.5,40,000కు అత్యధిక పాట పాడి విజేతగా నిలిచారు. తాసిల్దార్ దయానంద్ వెల్లడించిన వివరాల ప్రకారం, గతేడాది రూ.7 లక్షల పైగా పాట వచ్చినా ఈసారి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రత్యామ్నాయ సంతల ఏర్పాటు, వ్యాపారుల తక్కువ ఆసక్తి వల్ల పాటలు తగ్గినట్లు తెలిపారు. మూడో విడత వేలంలో విజేత తేలాక జిల్లా అధికారుల ఆదేశాలతో మంగళవారం (నేడు) గ్రామ సభలో సీక్రెట్ టెండర్ నిర్వహించారు. తుది నిర్ణయంలో రూ.6.80 లక్షల టెండర్ ఉన్నా, చివరకు మూడవసారి పాట వేసిన పెండెం వెంకన్నకు మరో రూ.10,000 పెంచి రూ.5,50,000కు సంత హక్కులు అప్పగించారు. ఈ ప్రక్రియ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామస్థ లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

## ఘనంగా నివాళులర్పించిన జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు.


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఈరోజు జగన్నాధపురం మెయిన్ సెంటర్ నందు ఉన్నా వైస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ప్రధాత, రైతు బంధావుడు ప్రతి పేదవాడి సొంతిల్లు కలను నెరవేర్చినది వైస్సార్,రెండు రూపాయలకే కిల్లో బియ్యం తో పేదవాడి కడుపు నింపిన గొప్ప మనిషి, చిన్నారుల ఉచితంగా గుండె ఆపరేషన్ చేపించిన చిన్నారుల గుండె చప్పుడు 108 అంబులెన్సు తో ఎందరో ప్రాణాలు నిలిపిన గొప్ప మనిషి, దేశ చరిత్రలో ఏక కాలంలో రైతు ఋణలను మాఫీ చేసి రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత నాడు రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అరువూరి వెంకటే శ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, తోటకూరి సైదేశ్వరరావు, తోటకూరి నరసింహా రావు, తోటకూరి హరీష్, సింగ్ కిషోర్, ఎస్సీ సెల్ మండల నాయకులు గంటెల కిరణ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యర్రమల ప్రసాద్, ఆళ్ల కోటయ్య, కాశీమల లక్ష్మణ్, దాసరి ఉపేందర్, కొత్తపల్లి నాగేష్, చింతకాయల రంగారా వు,యర్రమాల వెంకటేశ్వర్లు, కాసిమాల నారాయణ, మెట్టల బాబు, కాశీమాల రాజేష్, కాశీమల అశోక్,మొగుపోతుల సురేష్, ఎస్.కె నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా అరవింద్‌కు ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా శేషగిరిరావు - జ్యోతి రెండవ కుమారుడు బొర్రా అరవింద్ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపిటిసి బొర్రా ప్రసాద్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, నాగులవంచ సహకార సంఘం చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్,శ,పాతర్లపాడు మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, వందనం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, తిరుమలాపురం గ్రామ శాఖ అధ్యక్షులు బండి వీరయ్య,పెంట్యాల అప్పారావు, ఆలస్యం శంకర్, మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె ఖాసీం, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
09-07-2025


## వైయస్సార్ పథకాలను అమలు చేస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసిన పథకాలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మంగారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా భిక్కనూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా బోనాల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని డాక్టర్ సంగీత్ కుమార్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ డాక్టర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న, డాక్టర్ సుదీప్తి రెడ్డి, డాక్టర్ నీలిమ, హెడ్ నర్సు పద్మిని, ఆరోగ్య మిత్ర జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ రాకేష్, సీనియర్ అసిస్టెంట్ షఫీతో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చండి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలం నుండి పెద్ద మల్లారెడ్డి గ్రామానికి వెళ్లే రోడ్లలో గుంతలు ఏర్పడ్డాయి. గత కొద్దిరోజుల నుండి వాహనదారులు గుంతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద మల్లారెడ్డి గ్రామం నుండి బిక్కనూర్, కామారెడ్డి రోజు వందలాది మంది వెళ్తుంటారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు గుంతలు కనబడక ప్రమాదాల బారిన పడ్డారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని గుంతలను పూడ్చాలని వాహనదారులు కోర్చున్నారు.

## కూకట్ పల్లి పిఎస్ పరిధిలో ప్లెక్సీ కడుతుండగా కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ వద్ద విషాదం చోటు చేసుకుంది. కాలనీ లో ఉన్న సాయిబాబా ఆలయంలో జరుగుతున్న గురుపౌర్ణమి వేడుకలు సందర్భంగా మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో ఆలయానికి ప్లెక్సీ కట్టే ప్రయత్నం చేస్తున్నప్పుడు కరెంట్ షాక్ గురై ఆటో డ్రైవర్ జ్ఞానేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే క్రమంలో పక్కనే ఉన్న జనతా బార్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీస్‌లు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు..

## కల్తీకల్లు వల్ల 12 మంది అస్వస్థకు గురి..

### రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితులు..

### పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

శేర్లింగంపల్లి కి చెందిన 12 మంది నిరుపేదలు కల్తీకల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన భాదితులు. చికిత్స నిమిత్తం రాందేవ్ ఆస్పత్రి కి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే రాందేవ్ రావు ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి తక్షణ వైద్య సహాయం అందించాల్సిందిగా వైద్యులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితులకు అండగా ఉంటానని తెలియజేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ లీడర్ ఈ కల్లు దుకాణం నడుపుతున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని, ఈ విషయాన్ని ఇక్కడితో వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే కృష్ణా రావు హెచ్చరించారు.



## డా. వైయస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ లు కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు అని, ఆయన హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు,పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, భారతమ్మ, గుండా జ్యోతి,ఏఎంసీ డైరెక్టర్లు ఫణికుమార్, జమీల్, అరుణ్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, కరుణాకర్ నాయుడు, కొప్పిశెట్టి దినేష్, మధు మోహన్, అనిల్ యాదవ్, సుంకన్న, విట్టల్ రెడ్డి, భరత్, పొడుగు అప్పారావు, మహేందర్, పల్లపు వేణు, కొండల్ రెడ్డి, జహింగిర్, జిట్టా సునీల్ యాదవ్, మేకల మైకేల్, అక్బర్, శేఖర్ గజానంద్, కలికోట మహేష్, బాల్ రాజ్, శంకర్, జల్లా శివ, నజీర్, జిబిన్, బాలయ్య, వైయస్ఆర్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాందేవ్ రావు హాస్పిటల్ 28 మంది డాక్టర్ లకు ప్రతిష్టాత్మాక అవార్డులు..

### డైరెక్టర్ కమలాకర్ కి లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు

### డాక్టర్ కే ఛాయా దేవికి లివింగ్ లెజెండ్ అవార్డు

### డాక్టర్ ఏన్ యోబు కు ప్రత్యేకంగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా బి సి రాయ్ మెడికల్ ఎక్సెలన్స్, ఏ పి జె అబ్దుల్ కలాం మెడికల్ ఎక్సెలెన్స్ అవార్డులను యాక్ట్ నౌ ఫౌండేషన్ ద్వారా రాందేవ్ రావు హాస్పిటల్ లో పని చేస్తున్న అత్యంత అనుభవం, సేవ నిరుత కలిగిన మహోన్నతమైన 28 మంది డాక్టర్లను సత్కరించి గౌరవించడం జరిగింది. దీనిలో భాగంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ కమలాకర్ కి 57 సంవత్సరాలు దేశ రక్షణలో, వైద్య రంగం లో అపార అనుభవం కలిగినందుకు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు తో సత్కరించారు.డాక్టర్ కే ఛాయా దేకి లివింగ్ లెజెండ్ అవార్డు తో సత్కరించారు.స్త్రీ ప్రసుతి విభాగం లో 55 సంవత్సరాల అనుభవం ఉన్నందున ఈ అవార్డు ఇచ్చి సత్కరించారు.రాందేవ్ రావు ఆసుపత్రి లోని వివిధ భాగలలో పనిచేస్తున్న డాక్టర్లు,డాక్టర్ ఐ ధనలక్ష్మి జనరల్ ఫిజిషియన్, డాక్టర్ పి శ్రీనివాసులు జనరల్ సర్జన్, డాక్టర్ జె సుధారాణి అనేస్తేసిలోజిస్ట్, డాక్టర్ పి భవాని దివ్య పెడియాట్రిషియన్, డాక్టర్ ఎల్ ప్రమోదిని గై నాకలోజిస్ట్, డాక్టర్ ఏం మంజుల గైనాకలోజిస్ట్, డాక్టర్ సుప్రియ గైనాకలోజిస్ట్,డాక్టర్ బి పావని పాతోలోజిస్ట్, డాక్టర్ రాజీవ్ వర్మ ఆర్థోపెడిషన్, డాక్టర్ లోకేష్ రెడ్డి రేడియోలోజిస్ట్, డాక్టర్ కార్తీక్ రేడియోలోజిస్ట్, డాక్టర్ మౌనిక రేడియోలోజిస్ట్, డాక్టర్ స్వాతి రెడ్డి ఎమర్జెన్సీ ఫిజిషియన్, డాక్టర్ సుమ ఎమర్జెన్సీ ఫిజిషియన్, డాక్టర్ నాగేంద్ర పుల్మనాలోజిస్ట్, డాక్టర్ సైదులు గ్యాస్ట్రోంటీరలోజిస్ట్, డాక్టర్ స్మిత క్రిటికల్ కేర్, డాక్టర్ ధృతి క్రిటికల్ కేర్, డాక్టర్ స్వాతి దెర్మాటలోజిస్ట్, డాక్టర్ డి రాధ ఆప్తాల్మలోజిస్ట్, డాక్టర్ మంజుల ఒప్తాల్మలోజిస్ట్ , డాక్టర్ శ్రీదివ్య ఒప్తాల్మలోజిస్ట్, డాక్టర్ సత్యనారాయణ మెడికల్ ఆఫీసర్, లను ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులతో హైటెక్స్‌లో సత్కరించారు.డాక్టర్ ఏన్ యోబు ని ప్రత్యేకంగా ఎక్సెలెన్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పయనీర్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు తో సత్కరించడం జరిగింది.

## నిజాయితీ నిరూపించుకున్న ఆర్టీసీ డ్రైవర్

### పోగొట్టుకున్న బ్యాగును ప్రయాణికుడికి తిరిగి అప్పగింత

### డ్రైవర్ కి పలువురు అభినందనలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన సిహెచ్ హనుమంతరావు అనే ప్రయాణికుడు హైదరాబాదు నుండి మధిర కు వస్తున్న బస్సులో ప్రయాణిస్తూ తన బ్యాగ్ ను మర్చిపోయి బోనకల్ క్రాస్ రోడ్ లో బస్సు దిగి వెళ్ళిపోగా, బస్సు డిపో కు వెళ్లిన తర్వాత సీట్ లో ఉన్న బ్యాగ్ ను గమనించి న డ్రైవర్ వెంకటేశ్వర్లు బ్యాగ్ లో రెండు వేల రూపాయల నగదు, బంగారు నెక్లెస్,బంగారపు చైన్, బంగారపు చెవి దిద్దులు, మొబైల్ ఫోన్ ఉండగా సుమారు 10 లక్షలు విలువ చేసే బ్యాగును సదరు ప్రయాణికుడి కి ట్రాఫిక్ ఇంచార్జ్ బి.వెంకటేశ్వర్లు, మధిర బస్టాండ్ కంట్రోలర్,ఎస్. కె. కాలేషా, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో అందజేయడం జరిగింది. పొగోట్టుకున్న బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు డ్రైవర్ వెంకటేశ్వర్లు కు, డిపో మేనేజర్ డి. శంకర్రావు,కు మధిర డిపో సిబ్బంది కి సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా బ్యాగ్ ను అప్పజెప్పిన డ్రైవర్ కు పలువురు అభినందించారు.

## రామేశ్వర్‌పల్లిలో నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్మిస్తున్న రామాలయ నిర్మాణం కోసం కామారెడ్డి పటానికి చెందిన, కాంగ్రెస్ నాయకుడు గూడెం సుష్మ, శ్రీనివాస్ రెడ్డి చేయూత అందించారు. మంగళవారం 2 లక్షల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యుడు శంకరప్ప, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు నాగర్తి చిన్న భూమ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



బిక్కనూరు మండలం రామేశ్వర పల్లి లో మంగళవారం వన మనోహత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ సీఐ మధుసూదన్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్ రెడ్డి, సుదర్శన్, మండలం యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేశ్ ,మల్లారెడ్డిఎక్సైజ్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ గ్రామ అయ్యప్ప సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలం తిప్పాపూర్ అయ్యప్ప సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వీరమల్లు శ్రీనివాస్, ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కుంట నర్సారెడ్డి, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి, సెక్రటరీగా శ్రీనివాస్ తో పాటు మరో 9 మందిని సలహాదారులుగా ఎన్నుకున్నారు. వారిని పలువురు నూతన కార్యవర్గాన్ని అభినందించారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
09-07-2025
9

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉద్యోగులను సస్పెండ్ చేయాలి..

**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు కి వినతి..**

**జెఎన్ టియూ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం..**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



జేఎన్ టియూ సుల్తాన్పూర్ కళాశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయాలి విద్యను అభ్యసించే వాతావరణాన్ని నెలకొల్పాలి- స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం. జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు కి సుల్తాన్ పూర్ కళాశాలలో జరుగుతున్న కార్యకలాపాలపై విద్యార్థులు ఎంతో ఆవేదనతో స్థానిక అధికారులకు చెప్పుకోలేక విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు, ఈ మెయిల్ చేసిన విద్యార్థుల ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి. విశ్వవిద్యాలయంలో చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్ మాట్లాడుతూ జేఎన్టీయూ సుల్తాన్పూర్ కళాశాలలో జరుగుతున్నటువంటి కార్యక్రమాలపై, కార్యకలాపాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, విద్యార్థులు రాసిన లేఖలో వారి ఆవేదన చూస్తే వర్ణనాతీతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో సమస్యలు చెప్పుకోవడానికి కనీస అవకాశం లేకపోవడం నిజంగా దౌర్భాగ్యమని అన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రిన్సిపల్ , అధికారులతోనే విద్యార్థులకు సమస్యలు ఉంటే విద్యార్థులు ఏరకంగా తమ సమస్యలు చెప్పుకుంటారు, తమ చదువులను కొనసాగిస్తారని అన్నారు. తక్షణమే ప్రిన్సిపాల్‌ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎంత ఆవేదన ఉంటే గాని వారికి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నతాధికారులకు ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదులు చేశారో మనం అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను పిఈటి త్రిశూల్, విద్యార్థులను వేధిస్తున్న మిగతా అధ్యాపకుల విషయంలో సైతం విశ్వవిద్యాలయం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి విషయాలపై విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఒక ఉన్నత స్థాయి కమిటీని వేసి జెఎన్టియు సుల్తాన్పూర్ కార్యకలాపాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలి. ఈ కార్యకలాపాలకు భాషలను ఉద్యోగాల నుండి తొలగించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఎవరి మీద అయితే ఆరోపణలు చేస్తున్నారో ముందు వారిని ఆయా స్థానాలు, జేఎన్ టి యూ సుల్తాన్పూర్ కళాశాల నుండి వేరే కళాశాలకు బదిలీ చేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు విలువలు నేర్పాల్సిన గురువులే ఈ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం నిజంగా సరస్వతి మాతను అవమానించడమే అవుతుంది. కావున ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా వారిని సస్పెండ్ చేసి కళాశాలలో చదువుకునే వాతావరణాన్ని కల్పించాలి. అదేవిధంగా విద్యార్థుల పట్ల తప్పుడు చూపులు చూస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ను తొలగించాలి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను, స్కాలర్షిప్ సమస్యల పరిష్కారానికి అక్రమంగా డబ్బులను వసూలు చేస్తున్న ఉద్యోగులను తొలగించాలి. విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్న ఉద్యోగులను సైతం తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పూల అరవింద్ కుమార్, సుజయ్ దార్ల, దుర్గాప్రసాద్, సిద్ధార్థ, హేమంత్, చైతన్య , ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ 76 వ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కే. పీ. హెచ్. బీ కాలనీ టెంపుల్ బస్టాప్, కూకట్ పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు శేరి సతీష్ రెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్.రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, బండి రమేష్ టీ.పీ.సి.సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల దేశాల్ , ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, సంజీవరావు, యాదగిరి, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, సునీల్ యాదవ్, అస్మత్ బై, పులి శివ గౌడ్, బచ్చు రాజేశ్వరరావు, గంధం రాజు, బచ్చు మల్ళీ, గోవింద్ గౌడ్, అలీ, శంకర్, రేష్మ, సంధ్య, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, జెర్రిపాటి రాజు, చిటకూరు కృష్ణ, మహమ్మద్, మస్తాన్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, మల్లికార్జున్ యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, బాలరాజు, ప్రసన్నకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, ఫణింద్ర కుమార్, అరుణ్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, మారుతి, లక్ష్మి, కూకట్ పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, టెంపుల్ కమిటీ మెంబెర్స్,కార్యకర్తల, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్...!

**రౌడీ షీటర్లకి ఏసీపీ ఆఫర్..**

**నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై రౌడీ షీట్ ఎత్తివేసే అవకాశం..**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సీఐ నర్సింహ రాజు తోకలసి కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న బోనాలు వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 8 మంది రౌడీషీటర్లకు.. సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే బోనాలు పండుగ వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఎత్తివేసే అవకాశం ఉందని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఎస్ఐలు సరళ, వినోద్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేరల్ తండాలో రైతులకు యూరియా పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



**టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన**

గాంధారి మండలంలోని నేరల్ తండాలో మంగళవారం స్థానిక సొసైటీ గోదాములో మసాలా యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల సంచులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సంవత్సరాలుగా ఎరువుల కోసం ఎదురుచూస్తున్న రైతుల కల నేరవేరింది. తమ హయాంలో గోదాం నిర్మాణం పూర్తవడం, రైతులకు యూరియా అందించ గలిగినందుకు సంతోషంగా ఉంది" అని చెప్పారు. గ్రామ ప్రజల సహకారానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, వారి అభివృద్ధికి తోడుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, సీఈఓ గాండ్ల సాయిలు, డైరెక్టర్ గాండ్ల లక్ష్మణ్, సిబ్బంది సాయిరాం, మాలోత్ రమేష్, రైతులు బంత్య, రఘునాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులకు నెహ్రూ ధన్యవాదాలు తెలిపారు.

నేరల్ తండాలో యూరియా పంపిణీకి సంబంధించిన వార్తపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇంతకాలం ఎరువుల కోసం ఇబ్బందులు పడుతూ వచ్చాం. ఇప్పుడు మాకు సొసైటీ గోదాం నుంచే సరఫరా కావడం చాలా ఊరట కలిగించింది' రైతులు అన్నారు. డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ తీసుకున్న ముందడుగులు కొనియాడదగినవని, గ్రామ అభివృద్ధిలో ఇది ఒక మైలు రాయిగా పేర్కొన్నారు. పాలకవర్గం ఈ విధంగా రైతు సంక్షేమం కోసం పని చేస్తే, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకుంటాయని పలువురు అభిప్రాయపడ్డారు.


నిరుపయోగంగా మారిన గోదాం

# ఢిల్లీలో దారుణం..

# యువతి, పసికందుల హత్య

న్యూఢిల్లీ: ఢిల్లీలోని మజ్నూ కా తిలా ఏరియాలో మంగళవారం 22 ఏళ్ల యువతితోపాటు ఆమె పసికందు హత్యకు గురయ్యారు. ఇద్దరి గొంతులు చీల్చి ఉన్నాయని పోలీసులు చెప్పారు. ఇంటిలోంచి దుర్వాసన వస్తుండటంతో ఇరుగుపొరుగు వారు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన బయటపడింది. ఉత్తరాఖండ్‌కు చెందిన హతురాలు (22) తన భాగస్వామితో గొడవపడి అక్కడే రెండు బ్లాక్‌ల అవతల స్నేహితుని ఇంటిలో ఉంటుండగా ఈ హత్య జరిగిందని పోలీసులు చెప్పారు. ఆ సమయంలో ఆమె తల్లి పెద్ద కుమార్తెను స్కూలు నుంచి తీసుకురావడానికి బయటకు వెళ్లింది. నిందితుడు ఇంటికివచ్చి యువతిని, పసికందును హత్య చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు. పసికందు తండ్రి మొబైల్ షాపు నడుపుతుంటాడు. అయితే హత్య జరిగిన సమయంలో ఆయన కూడా పనికోసం బయటకు వెళ్లినట్టు తెలుస్తోంది. సివిల్ లైన్ పోలీస్ స్టేషన్ బృందం సంఘటన ప్రదేశానికి వెళ్లి హతులు ఇద్దరూ రక్తపు మడుగులో ఉండడం చూశారు. ఈలోగా ఒక లాడ్జిలో నిందితుడు ఉండడాన్ని గమనించి పట్టుకోడానికి వల పన్నారు. రెండు మృతదేహాలను పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. సిసిటివి ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. హత్యలకు దారి తీసిన కారణాలేమిటో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

# ఒక కుక్క అరుపు..

# 67 మంది ప్రాణాలను కాపాడింది!

డెహ్రాడూన్ :భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగి పడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు 67 మంది ప్రాణాలను కాపాడింది. హిమాచల్‌లో మండి జిల్లా భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైంది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పెద్ద కొండచరియ విరిగి పడింది. ఆ గ్రామస్థుడు నరేంద్ర మాట్లాడుతూ.. "మా ఇంటి రెండో అంతస్తులో ప్రతిరోజూ ఓ శునకం నిద్రపోతుంది. అయితే ఆ రోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలు పెట్టింది. మరోవైపు కుంభవృష్టి కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి అందరినీ నిద్రలేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో లేదో మా గ్రామంపై కొండచరియ విరిగి పడింది. పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయి" అని ఆయన వెల్లడించారు.

# భద్రాద్రి ఈవోపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)..



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో పోలవరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణలోని 7 మండలాలను ఆంధ్రాలో విలీనం చేసిన విషయం తెలిసిందే. పోలవరం ముంపు లేకున్నా భద్రాచలం పట్టణాన్ని అనుకొని ఉన్న చుట్టుపక్కల గ్రామాలను ఆంధ్రాలోకి విలీనం చేశారు. ఈ విలీనంతోనే భద్రాచలం ఆలయ భూములు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్ళాయి దీంతో అప్పటినుండి స్థానికులు భూములను అక్రమించడం ప్రారంభించారు. ఈ క్రమంలో స్వామి వారి భూముల కబ్జాపై సమాచారం అందుకున్న ఇఒ మంగళవారం పురుషోత్తపట్నంకు చేరుకున్నారు. ఆక్రమణకు గురవుతున్న భూముల్ని భూకబ్జాదారుల నుంచి కాపాడేందుకు వెళ్లిన ఆమెపై భూకబ్జాదారులంతా మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ దాడితో ఆమె స్పృ తప్పిపోయారు. ఈ హఠాత్పరిణామంతో అప్రమత్తమైన స్థానికులు, పోలీసులు ఆమెను అత్యవసర చికిత్స నిమిత్తం భద్రాచలం పట్టణంలోని ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారు.

**భూకబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**

భద్రాచలం రామాలయ ఇఒ రమాదేవిపై భూ ఆక్రమణదారులు దాడి చేసిన ఘటనపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో స్పందించారు. ఆలయాల ఇఒలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవుని భూములు కబ్జా చేస్తే పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. భద్రాద్రి రాముని ఆలయ భూముల సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఏపి ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

# సవాలు విసిరి పారిపోయిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)..

మంగళవారం ఉదయం 11 గంటలకు తాము వస్తున్నామనీ, అక్కడే చర్చకు రావాలని కోరినట్టు తెలిపారు. సీఎం రాలేకపోయినా సరే%ా% ఆయన పక్షాన ఉప ముఖ్యమంత్రి గానీ, వ్యవసాయశాఖ మంత్రి గానీ, లేకపోతే ఎవరైనా మంత్రులు వచ్చినా తాము చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నీళ్లు, నియామకాలు, నిధులను తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. బనకర్లకు పచ్చజెండా ఊపుతూ, కృష్ణా నీటిని ఆంధ్రకు తరలిస్తే ఆయన కండ్లు మూసుకున్నారని మండిపడ్డారు. రైతుభరోసా, రైతు రుణమాఫీ దక్కని రైతుల జాబితాలు, ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలు, బోనస్ రాక మిల్లర్లకు అమ్ముకుని నష్టపోయిన రైతుల జాబితాలతో తాను చర్చించేందుకు వచ్చినట్టు చెప్పారు. గత కాంగ్రెస్ పాలన నాటి రోజులను మళ్లీ తెచ్చారనీ, రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలవాటు**

మాట తప్పడం, పారిపోవడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 2018లో కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేశారని తెలిపారు. జీహెచ్‌ఎంసీలో బీఆర్ఎస్ సొంతగా గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మరోసారి మాట తప్పి పారిపోయారని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో పిల్లలు పోస్టు పెడితే గజ గజ వణికిపోయే సీఎం రేవంత్ రెడ్డితో చర్చించేందుకు కేసీఆర్ అవసరం లేదనీ, బీఆర్ఎస్‌లో ఏ నాయకుడైనా సరిపోతాడని అన్నారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వకుండా కాలక్షేపం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999